ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది 01.02.2025 సమయం 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. వ్యవసాయం, గ్రామీణ వికాసం , నగరాభివృద్ధికి బడ్జెట్ లో ప్రభుత్వం ప్రాధాన్యత ఇచ్చిందని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ చెప్పారు.
2. 140 కోట్ల మంది భారతీయుల ఆకాంక్షలను నెరవేర్చ డంలో ప్రభుత్వ నిబద్ధతను 2025-26 కేంద్ర బడ్జెట్ ప్రతిబింబిస్తోందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు.
3. అంతర్జాతీయంగా అనిశ్చితి మధ్య మన ఆర్థిక సంక్షోభాన్ని పరిష్కరించవలసిన తరుణంలో ప్రభుత్వం భావ దారిద్ర్యంతో వ్యవహరించిందని ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధి అన్నారు.
4. చత్తీస్ గడ్ లో బీజాపూర్ జిల్లాలో భద్రతా దళాలతో జరిగిన ఎదురుకాల్పుల్లో 8 మంది మావోయిస్టులు మరణించారు.

**SITARAMAN -BUDGET**

ప్రభుత్వం వ్యవసాయం, గ్రామీణ వికాసం, నగరాభివృద్ధిపై ప్రధానంగా దృష్టి కేంద్రీకరించిందని , సంస్కరణలపై ప్రాధాన్యం కొనసాగించిందని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ చెప్పారు. కొత్త ఢిల్లీలో ఈ మధ్యాహ్నం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వికసిద్భారత్ దిశగా దేశం ముందుకు సాగేందుకు బడ్జెట్ పలు అంశాలను ప్రస్తావించిందని పేర్కొన్నారు. ఆరు నిర్దిష్టమైన సంస్కరణలను గుర్తించామని , సంస్కరణల వైపు ప్రభుత్వం కొనసాగుతుందని తెలిపారు. బడ్జెట్లో ఆరోగ్యం, విద్యకు ప్రాధాన్యం ఇచ్చినట్లు పేర్కొన్నారు. ప్రజాభిప్రాయానికి స్పందనగా గత జులైలో ఆదాయపు పన్ను సరళిని సరళతరం చేస్తామని ప్రకటించడం జరిగిందని , ఈ పనిని ఇప్పటికే పూర్తి చేసామని నిర్మలాసీతారామన్ వివరించారు. ఈ మేరకు వచ్చేవారం కొత్త

ఆదాయపన్ను బిల్లును పార్లమెంట్లో ప్రవేశపెడతామన్నారు. ప్రభుత్వ మూలధన వ్యయం తగ్గించడం జరగదని ఆమె ప్రత్యేకంగా తెలిపారు.

NSD

**DUGET-IT:**

శీఘ్ర పురోగతి, సమ్మిళిత అభివృద్ధి, ప్రైవేట్ రంగ పెట్టుబడులను ప్రోత్సహించడం, మధ్యతరగతి ఆర్థిక శక్తిని పెంపొందించడంపై బడ్జెట్ దృష్టి సారించినట్లు వరుసగా 8వ సారి లోక్‌సభలో బడ్జెట్ ప్రవేశపెడుతూ నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. ఇప్పుడు పన్ను రహిత స్లాబ్‌ను పన్నెండు లక్షల రూపాయల ఆదాయం వరకు పొడిగిస్తున్నట్లు ఆమె ప్రకటించారు. 75 వేల రూపాయల స్టాండర్డ్ డిడక్షన్‌ని కలిపితే సంవత్సరానికి మొత్తం 12 లక్షల డెబ్బై ఐదు వేల రూపాయల ఆదాయంపై పన్ను వుండదని చెప్పారు. వ్యక్తిగత ఆదాయపు పన్నుకు సంబంధించి ఆర్థిక మంత్రి కొత్త ఆదాయపు పన్ను స్లాబ్‌లను కూడా ప్రవేశపెట్టారు. నాలుగు లక్షల రూపాయల వరకు ఆదాయంపై పన్ను ఉండదని , నాలుగు నుంచి ఎనిమిది లక్షల రూపాయల వరకు ఐదు శాతం , ఎనిమిది నుంచి పన్నెండు లక్షల రూపాయల స్లాబ్‌కు పది శాతం పన్ను చెల్లించాలన్నారు.

**NSD**

**SENIOR CITIZENS:**

కొత్త బడ్జెట్‌లో వయోధికులకు వడ్డీపై పన్ను మినహాయింపు పరిమితిని 50 వేల నుండి లక్ష రూపాయలకు పెంచారు. అద్దెపై TDS వార్షిక పరిమితిని 2 లక్షల 40 వేల నుండి 6 లక్షలకు పెంచారు. దీని వల్ల TDSకి సంబంధించిన లావాదేవీల సంఖ్య తగ్గుతుందని , చిన్న పన్ను చెల్లింపుదారులకు ప్రయోజనం చేకూరుతుందని ఆర్థిక మంత్రి తెలిపారు.

**NSD**

**PM BUDGET:**

140 కోట్ల మంది భారతీయుల ఆకాంక్షలను నెరవేర్చ డంలో ప్రభుత్వ నిబద్ధతను 2025-26 కేంద్ర బడ్జెట్ ప్రతిబింబిస్తోందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. భారతదేశ అభివృద్ధిపథంలో ఈ బడ్జెట్ ఒక ముఖ్యమైన మైలురాయని ప్రధానమంత్రి బడ్జెట్ అనంతర సందేశంలో పేర్కొన్నారు. ఈ బడ్జెట్ ప్రతి భారతీయుడి కలలను నెరవేరుస్తుందని , దేశంలో పొదుపు, పెట్టుబడులు, వినియోగం, వృద్ధిని పెంపొందించేలా ఉందని నరేంద్రమోదీ పేర్కొన్నారు.

12 లక్షల రూపాయల వరకు ఆదాయాన్ని పన్ను నుండి మినహాయించినందు వల్ల దేశంలోని మధ్యతరగతి ప్రజలకు ఈ బడ్జెట్ ఎంతో మేలు చేస్తుందని మోడీ అన్నారు. వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడంతో పాటు గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ఊతమిస్తుందని చెప్పారు. పారిశ్రామికవేత్తలు, ఎంఎస్ఎంఈలు, చిన్న వ్యాపారాలకు సాధికారత కల్పించేందుకు తయారీ రంగంపై దృష్టి సారిస్తుందని ప్రధానమంత్రి చెప్పారు.

**NSD**

**RAHUL GANDHI**

అంతర్జాతీయంగా అనిశ్చితి మధ్య మన ఆర్థిక సంక్షోభాన్ని పరిష్కరించవలసిన తరుణంలో బడ్జెట్ లో ప్రభుత్వం భావ దారిద్ర్యంతో వ్యవహరించిందని ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధి అన్నారు. బడ్జెట్ బుల్లెట్ గాయాలకు పట్టి వేసినట్లు ఉందని ఎక్స్ లో వ్యాఖ్యానించారు.

x

**BUDGET ALLOCATION:**

రక్షణ మంత్రిత్వ శాఖ కోసం 2025-26 ఆర్థిక సంవత్సరానికి ఆరు లక్షల ఎనభై ఒక్క వేల కోట్ల రూపాయలను కేంద్ర బడ్జెట్ లో కేటాయించారు. ఇది 2024-25 ఆర్థిక సంవత్సరం బడ్జెట్ కంటే 9.53 శాతం ఎక్కువ. ఇందులో రక్షణ శాఖ పెన్షన్ల కోసం 1 లక్ష 60 వేల 795 కోట్ల రూపాయలు కేటాయించారు. వికసిత్ భారత్ సంకల్పాన్ని నెరవేర్చే విధంగా బడ్జెట్‌ను

సమర్పించినందుకు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అభినందించారు.

**NSD**

**NADDA-BUDGET**

బడ్జెట్ లో 140 కోట్ల మంది భారతీయుల స్వప్నాలు, ఆకాంక్షలకు అద్దం పట్టిందని ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా అన్నారు. వ్యవసాయం సూక్ష్మ , చిన్న, మధ్య తరహా పరిశ్రమలు , పెట్టుబడులు, ఎగుమతులపై ప్రధానంగా దృష్టి పెట్టి పేదలు , యువత, రైతులు, మహిళల అభ్యున్నతికి దోహదం చేసేదిగా రూపొందిందని సామాజిక మాధ్యమంలో తెలిపారు.

NSD

**SHIVRAJ-BUDGET**

కేంద్ర బడ్జెట్లో కాటన్ ప్రొడక్టివిటీ మిషన్ ప్రకటించడం పట్ల వ్యవసాయం , రైతు సంక్షేమ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌవాన్ హర్షం వ్యక్తం చేశారు. దీనివల్ల పత్తి ఉత్పత్తి పెరగడమే కాకుండా, నాణ్యత కూడా పెరుగుతుందని అన్నారు. బీహార్ లో మఖాన బోర్డు ఏర్పాటు వల్ల మఖాన ప్రాసెసింగ్ లో పనిచేస్తున్న కార్మికులకు సహాయకారిగా ఉంటుందన్నారు.

సౌండ్ బైట్ ... శివరాజ్ సింగ్ చౌహాన్

కేంద్ర మంత్రులు అశ్విని వైష్ణవ్, పీయూష్ గోయలు, ప్రహ్లాద్ జోషి, తదితరులు కూడా కేంద్ర బడ్జెట్ పట్ల హర్షం వ్యక్తం చేశారు.

NSD

**సిఐఐ తెలంగాణ**

దేశ స్థూల దేశీయోత్పత్తి పెంచడమే లక్ష్యంగా ఆర్థిక మంత్రి బడ్జెట్ ప్రవేశపెట్టారని సిఐఐ తెలంగాణ స్టేట్ కౌన్సిల్ చైర్మన్ డి.సాయిప్రసాద్ అన్నారు. భారతీయ పరిశ్రమ సమాఖ్య

తెలంగాణ శాఖ ఆధ్వర్యంలో హైదరాబాద్ లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఆదాయ పన్నుపై 12 లక్షల వరకు సంపాదన ఉన్నవారికి పన్ను మినహాయింపు ఇవ్వడం శుభపరిణామం అన్నారు. వ్యవసాయ రంగానికి ఈ బడ్జెట్ లో పెద్ద పీట వేశారని తెలిపారు.

బైట్ ... డి.సాయిప్రసాద్

(HYD -PTC)

**PARLIAMENT ADJOURNED**

కేంద్ర బడ్జెట్ ప్రవేశపెట్టిన అనంతరం లోక్సభ వాయిదా పడింది. ఉదయం సభ సమావేశం కాగానే ఆర్థిక మంత్రి బడ్జెట్ ప్రవేశపెట్టబోగా కాంగ్రెస్ , సమాజ్వాది పార్టీ , డిఎంకె మొదలైన ప్రతిపక్ష సభ్యులు కొద్దిసేపు వాకౌట్ చేశారు. మహా కుంభమేళా ఘటనపై వారు ఆందోళన చేశారు. లోక్సభలో బడ్జెట్ ప్రవేశపెట్టిన అనంతరం మధ్యాహ్నం రాజ్యసభలో బడ్జెట్ ప్రవేశపెట్టారు. అనంతరం వాయిదా పడింది. ఉభయ సభలు సోమవారం తిరిగి సమావేశం అవుతాయి.

NSD

**DHANYA KRISHI YOJANA:**

తక్కువ ఉత్పాదకత కలిగిన 100 జిల్లాల్లో వ్యవసాయ దిగుబడి పెంచడంతో పాటు కోటి 70 లక్షల మంది రైతులకు ప్రయోజనం చేకూర్చే లక్ష్యంతో ప్రధానమంత్రి ధాన్య కృషి యోజనను ప్రకటించారు. గ్రామీణ ప్రజల సంక్షేమం కోసం నూనె గింజల జాతీయ మిషన్ ను, కిసాన్ క్రెడిట్ కార్డ్ ల ద్వారా మెరుగైన రుణ సౌకర్యాలను కూడా ప్రారంభించినట్లు ఆమె తెలిపారు. కిసాన్ క్రెడిట్ కార్డుల కింద రుణ పరిమితిని మూడు లక్షల నుంచి ఐదు లక్షల రూపాయలకు పెంచుతామని మంత్రి తెలిపారు. కందిపప్పు, మినప పప్పు, ఎర్ర పప్పు లకు ప్రాధాన్యతనిస్తూ పప్పు ధాన్యాలలో ఆత్మ నిర్భరత కోసం ఆరేళ్ల మిషన్ను కూడా బడ్జెట్లో ప్రకటించారు. కేంద్ర సంస్థలైన NAFED, NCCF ఈ మూడు పప్పు ధాన్యాలను ఈ ఏజెన్సీలలో నమోదు

చేసుకున్న,  ఒప్పందాలు కుదుర్చుకున్న రైతుల నుండి వచ్చే నాలుగు సంవత్సరాలలో కొనుగోలు చేస్తాయి.

**NSD**

**MAHAKUMBH -VP**

మహా కుంభమేళాలో ఉప    రాష్ట్రపతి జగదీప్ ధన్కడ్ ఈరోజు పుణ్యస్నానం    ఆ చరించారు. ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ వెంట రాగా తమ కుటుంబ సభ్యులతో కలిసి బడే హనుమాన్ మందిర్లో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఉపరాష్ట్రపతి మాట్లాడుతూ మనదేశంలో ఇంతటి మహా ఘటన ఇంతకుముందు ఎన్నడూ ఊహించలేదని తెలిపారు. పాలనా యంత్రాంగం అద్భుతమైన ఏర్పాట్లు చేసిందని అభినందించారు.

NSD

## CHHATTISGARH-MAOISTS

చత్తీస్ గడ్ లో బీజాపూర్ జిల్లాలో భద్రతా దళాలతో జరిగిన ఎదురుకాల్పుల్లో 8 మంది మావోయిస్టులు మరణించారు. మావోయిస్టుల మృతదేహాలతో పాటు ఇన్సాస్ రైఫిల్, బ్యారెల్ గ్రనేడ్ లాంచర్ తో సహా పలు ఆయుధాలను ఘటనా స్థలం నుంచి పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

NSD

## KGS    EP I    1.2.25

## SITHARAMAN - BUDGET

Finance Minister Nirmala Sitharaman today said that the Union Budget focuses on agriculture, rural prosperity, urban development, and continues to lay emphasis on reforms. Addressing media in New Delhi this afternoon, the Finance Minister said that the Budget says several things about India's path towards Viksit Bharat. She added that six specified reforms have been identified in which government will continue its reform agenda. Ms Sitharaman said interests of health and education have been prioritised in the Budget.

The Finance Minister highlighted that responding to the voice of the people, the income tax simplification announced last July is already completed in its works. She said the new income tax bill in this regard will be introduced in Parliament next week. She also said that tariffs are being simplified and brought down.

The Finance Minister also emphasised that there is no reduction in the public spending on capital expenditure. She said government continues to place emphasis on the multiplier effect that capital expenditure done by government has shown. She pointed out that fiscal prudence is being maintained.

<><>Suparna/1622 hrs

**KGS EP-I 01.02.2025**
**PM-BUDGET**

Prime Minister Narendra Modi has said that the union budget 2025-26 reflects the government's commitment to fulfilling the aspirations of 140 crore Indians. In his post budget message, the Prime Minister said, this budget is an important milestone in India's development journey. Mr Modi said that this budget fulfils the dreams of every Indian. He called the budget a force multiplier, adding that it will enhance savings, investment, consumption and boost-up growth in the country.

**BYTE-NARENDRA MODI**

Mr Modi also said that the budget will greatly benefits the middle class of the country as the income upto 12 lakh rupees has been exempted. He said that it will empower the agriculture sector and give boost to rural economy. The Prime Minister said that it focuses on manufacturing to empower entrepreneurs, MSMEs and small businesses.

**BYTE-NARENDRA MODI**
**SAKLEN/ANAND/1451**

**KGS :: HC EP-I 01.02.2025**
**REV MAHAKUMBH - VP**

Vice President Jagdeep Dhankhar today visited Mahakumbh, Prayagraj and took a holy dip in Triveni Sangam, the confluence of the Ganga, Yamuna, and Saraswati River. Mr Dhankhar performed puja at Bade Hanuman Mandir accompanied by his family and Uttar Pradesh Chief

Minister Yogi Adityanath. Talking to reporters, Jagdeep Dhankhar said, he had never imagined that such an event would take place in India. He added that the excellent arrangements made by the administration are truly overwhelming.

**(Byte - Jagdeep Dhankhar)**

**<><>DIPENDRA/AMAN/PRAYAGRAJ/MAIL/ 1701 HRS**

**KGS EP-I 01.02.2025**

**NADDA-BUDGET**

Health Minister JP Nadda welcomed the Union Budget 2025 saying that it is a visionary roadmap that embodies the aspirations and dreams of 140 crore Indians, lighting the way towards the vision OF Vikshit Bharat. In a social media post, Mr. Nadda said that by focusing on the four engines- Agriculture, MSME, Investment and Export, the budget will drive the aspirations of Gareeb, Yuva, Annadata and Nari, ensuring that no one is left behind on the road to progress. He also said that it will provide direction to the reconstruction of a strong, prosperous and self-reliant India.

**<><><>SUMIT/1522**

**KGS EP-I 01.02.2025**

**SHIVRAJ-BUDGET**

Agriculture and Farmers Welfare Minister Shivraj Singh Chouhan today said that the Cotton Productivity Mission announced in the Union Budget 2025 intends to increase not only the productivity of cotton but also its quality. Briefing the media in New Delhi, Mr. Chouhan said that for the production of high-quality cotton, efforts will be made to improve fibre processing and infrastructure to promote sustainable natural fibre. He added that the formation of the Makhana board in Bihar will be helpful to do many works like processing of Makhana.

**[BYTE SHIVRAJ]**

**https://x.com/ANI/status/1885626398653706530**

**<><><>SUMIT/1555**

**KGS :: KAVITA EP-I 01.02.2025**

**MAHAKUMBH - VP**

Vice President Jagdeep Dhankhar has reached Mahakumbh, Prayagraj to take a holy dip at the Triveni Sangam, confluence of the Ganga, Yamuna, and Saraswati River. Uttar Pradesh Chief Minister Yogi Adityanath received the Vice President at airport. One hundred eighteen member delegations, including Heads of Mission, spouses of Head of Missions, and diplomats from 77 countries will also take a holy dip at Sangam. The Diplomats will visit Akshayvat and Bade Hanuman Temple in Prayagraj. They will also explore the Mahakumbh through modern technology at the Digital Mahakumbh Experience Centre.

**<>DIPENDRA/AMAN/PRAYAGRAJ/1532 HRS**

**GAURAV : MADHVI DP-I**

**01.02.2025**

**PARLIAMENT ADJOURNED**

The Lok Sabha has been adjourned for the day after the presentation of the Union Budget. Earlier in the morning, when the House met and the Finance Minister began to present the Budget, some Opposition MPs including from Congress, Samajwadi Party and DMK staged a brief walkout. They were protesting over the Maha Kumbh incident. The Rajya Sabha has also been adjourned for the day. The Upper House met this afternoon after the presentation of the Budget in the Lok Sabh and the copy of the Budget was tabled in the Rajya Sabha and later it was also adjourned for the day. The two Houses will now meet on Monday.

**PARLIAMENT TEAM/MAIL/ 1333 HRS**

**KGS :: MEENU EP-I 01.02.2025**

**CHHATTISGARH-MAOISTS**

In Chhattisgarh, eight Maoists have been killed in an encounter with security forces in Bijapur district today. The bodies of killed Maoists have been recovered. Security forces have also recovered several weapons including INSAS rifle and Barrell Grenade Launcher from the spot. According to the information given by the police, the District Reserve Guard, Special Task Force, CRPF and Joint team of Cobra Battalion had launched an anti -Maoist campaign after receiving an intelligence inputs

about the presence of Maoists in Gangalur area. Since this morning, there was intermittent firing between security forces and Naxalites. The search operation is still going on in the area.
<>**Vikalp Shukla/CHHATTISGARH/MAIL/1814HRS.**